# స్వాతి మాసపత్రిక

1970లో ఆరంభించబడిన ఈ పత్రిక- ఆదినుంచీ పాఠకులకి మెరుగైన కథల్నీ, మేలైన రచనల్నీ సరసమైన ధరకి అందజేస్తోంది. ఇతోధిక పారితోషికంతో రచయితల్ని ప్రోత్సహిస్తూ, శతాధిక ప్రయోగాలతో పాఠకుల సాహితీతృష్ణని తీర్చుతున్న ఈ పత్రికకి శ్రీ వేమూరి బలరాం సంపాదకత్వం ప్రత్యేకతనిచ్చింది. ప్రతి నెలా ఓ అనుబంధ నవలని 'స్వాతి ముత్యం'గా ఇవ్వడం- ఎన్నో పత్రికలకి ఒరవడి పెట్టింది. పోటీలని కూడా ఒక పద్ధతిలో నిర్వహించే ఈ పత్రిక ఏటా 'అనిల్' పేరిట ఉత్తమ కథల్నీ, నవలల్నీ గణనీయమైన పారితోషికా లతో సత్కరిస్తుంది. ప్రచురణకి ముందే రచనలకి పారితోషికం అందజేయడం స్వాతి ప్రత్యేకత.

ప్రతినెలా కనీసం నాలుగు కథలుంటాయి. 'పురాణ విజ్ఞానం' శీర్షికలో మల్లాది చన్ద్రశేఖరశాస్త్రి పురాణాలకి సంబంధించిన సందేహాలు తీరుస్తారు. 'ఈ నెల డైరీ' పేరిట ప్రతినెలా డా. దుగ్గరాజు శ్రీనివాసరావు ఏ నెల కానెల వార్తా విశేషాలని క్లుప్తంగా పరిచయం చేస్తారు. 'పాత కెరటాలు' శీర్షికలో మాలతీ చందూర్ ఓ మంచి నవలని (ఎక్కువగా ఆంగ్లంవీ, అప్పుడప్పుడు తెలుగువీ) రసహృదయంతో పరిచయం చేస్తారు. తెలుగు నాట జరిగే సాహితీ సదస్సుల ఛాయాచిత్రాలకి 10-12 పేజీలు కేటాయించడం విశేషం. పత్రిక చివరి పేజీలో పాఠకుల చమత్కారానికి పదును పెట్టే 'ఈ నెల ప్రశ్న' (ఉత్తమ సమాధానానికి ప్రస్తుతం 222 రూపా యల బహుమతి) ఉంటుంది. 'వినదగునెవ్వరు చెప్పిన' అంటూ పాఠకుల అభిప్రాయాల్ని ప్రకటించడమేకా క, ఉత్తమంగా ఎన్నిక చేసిన ఉత్తరానికి నూటపదహార్ల బహుమతి కూడా ఉంది. మధ్య పేజీలలో ఉత్తమాభి రుచికి అద్దంపట్టే కార్టూన్లు, సూక్తులు, 'ఈ నెల విడుదలలు' పేరిట కొత్త పుస్తకాల పరిచయం, వివిధ రంగా లని స్పృశించే విభిన్నమైన శీర్షికలు ఉంటాయి.

వీటన్నింటి విలువా నెలకి పది రూపాయలు.